www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 03 | మంగళవారం | 29 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న గజ్వేల్ షీటీమ్ బృందం



3

## కేంద్రానికి సుప్రీం నోటీసులు

### ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టులో విచారణ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఓటీటీ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌ను నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు సోమవారం నోటీసులు జారీ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఓటీటీ, సోషల్ మీడియాలో లైంగికంగా అసభ్యకరమైన కంటెంట్‌ను

2

## భారత్, ఫ్రాన్స్ కీలక ఒప్పందం

### నావికాదళం కోసం రూ. 63 వేల కోట్ల డీల్.. 26 రాఫెల్ మెరైన్ విమానాలను కొనుగోలు



తొలిఅడుగు ఇంటర్నెట్ డెస్క్: భారత్, ఫ్రాన్స్ దేశాలు సోమవారం కీలక ఒప్పందంపై సంతకం చేశాయి. భారత నావికాదళం కోసం 26 రాఫెల్ మెరైన్ విమానాలను కొనుగోలు చేసేందుకు సోమవారం ఇరు దేశాలు రూ. 63 వేల కోట్ల మెగా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ కార్యక్రమానికి భారతదేశం తరపున రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, నేవీ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ కె. స్వామినాధన్ హాజరయ్యారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు

2

# పాక్ పౌరులకు ముగిసిన డెడ్ లైన్




- గడువు దాటినా ఇక్కడే ఉంటే మూడేళ్లు జైలు, 3 లక్షల జరిమానా.. పాక్ పౌరులకు కేంద్రం హెచ్చరిక
- పహల్గాం ఉగ్రవాద దాడిపై భారత్ కఠిన చర్యలు
- మహారాష్ట్రలోనే 5 వేల మంది పాకిస్థానీయులు.. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 250 మంది




తొలిఅడుగు, హైదరాబాద్ : పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం భారత్ పాకిస్థాన్‌పై కఠినంగా వ్యవహరి స్తోంది. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న పాక్ దేశస్థులు ఈనెల 27వ తేదీ(ఆదివారం) లోపు తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇక మెడికల్ వీసాల మీద వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం మరో రెండు రోజుల సమయం ఇచ్చారు. ఇలాంటి వారు ఈనెల 29వ తేదీ లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. ఇప్పటికే భారత్, పాక్ సరిహద్దుల్లో ఉన్న అట్టారీ బోర్డర్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం మూసివేసింది. కాగా.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ 5 వేల మంది పాకిస్థాన్ పౌరులు.. దేశం విడిచి వెళ్లాలని సూచించినట్లు మహారాష్ట్ర మంత్రి యోగేష్ కదమ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో దీర్ఘకాలిక వీసాలపై దాదాపు 4 వేల మంది పాకిస్థానీ యులు ఉండగా.. సార్క్ వీసా కింద మరో 1000 మంది ఉన్నారని తెలుస్తోంది. ఈ వెయ్యి

2




## తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం

తొలిఅడుగు, డెస్క్ : తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహ దారిపై పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్ కిందకు కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు

## పిల్లలు పాక్ కు.. తల్లి భారత్ లోనే..



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అటారీ సరిహద్దు వద్ద హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. కన్న బిడ్డలకు దూరమై ఓ తల్లి పడుతున్న వేదన చూపరులను కంటతడి పెట్టిస్తోంది. పాకిస్థాన్‌లోని తన కుటుంబం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన రుఖ్సార్ అనే మహిళకు నిరాశే ఎదురైంది. పాస్‌పోర్ట్ సమస్యల కారణంగా ఆమెను అధికారులు సరిహద్దు వద్ద నిలిపివేయగా, ఆమె నలుగురు పిల్లలు మాత్రం పాకిస్థాన్ చేరుకున్నారు. దీంతో తన బిడ్డలకు

2

## భూ భారతి రైతులకు శ్రీరామరక్ష



తొలిఅడుగు, హైదరాబాద్ : భూ భారతి చట్టంలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని..ధరణిలా ఇది నాలుగు గోడల మధ్య తెచ్చిన స్వార్థ పూరిత చట్టం కాదని..రైతులకు భూ భారతి చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామ న్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి -2025 చట్టాన్ని

2

## కేసీఆర్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

### రాహుల్ గాంధీతో గ్యాప్ ఉందన్న చర్చలో వాస్తవం లేదు : సీఎం రేవంత్‌రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : ఆపరేషన్ కగార్‌పై తమ పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి మించిన యోధు రాలు లేరని ప్రశంసించారు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరా గాంధీదేనని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని ఆరోపణలు చేశారు. తనకు,రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందని ఉద్ఘాటించారు. తాను ఎవర్నీ నమ్మించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీంలు ఏ రాష్ట్రంలోనూ అమల్లో లేవని తెలిపారు. సోమవారం మాజీ మంత్రి జానారెడ్డి ఇంట్లో శాంతి చర్చలపై సమావేశం జరిగింది. శాంతి చర్చలపై సీఎం రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో ఫోన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గతంలో శాంతి చర్చల సమయంలో ఉమ్మడి ఏపీ పార్టీ

2

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్




తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పనుంది. త్వర లోనే పోలీసు శాఖలో భారీ ఎత్తున ఉద్యోగ నియామ కాలకు సన్నాహాలు చేస్తుంది. పోలీస్

2

## కేంద్రానికి సుప్రీం నోటీసులు

మొదటిపేజీ తరువాయి

నిషేధించేందుకు, కట్టడి చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని, ఇందుకోసం ఒక జాతీయ కంటెంట్ నియంత్రణ అథారిటీని ఏర్పాటు చేయాలని ఐదుగురు పిటిషనర్లు తమ వ్యాజ్యంలో కోర్టును అభ్యర్థించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ తరహా కంటెంట్ నియంత్రణకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలు అమల్లో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని కఠిన నిబంధనలను అమలు చేస్తామని ఆయన ధర్మాసనానికి తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి అభ్యంతరకరమైన కంటెంట్ వల్ల కేవలం పిల్లలు, యువత మాత్రమే కాకుండా పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది సమాజంలో వికృత పోకడలకు, అసహజ లైంగిక ధోరణులకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొంది. తద్వారా దేశంలో నేరాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. అయితే, విచారణ సమయంలో పిటిషనర్లు పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాలకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రస్తావించారు. ఇప్పటికే న్యాయస్థానాలు పరిపాలన, కార్యనిర్వాహక విషయాల్లో జోక్యం చేసుకుంటున్నాయనే ఆరోపణలు తమపై వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో, తదుపరి విచారణలో కేంద్రం, సంబంధిత సంస్థలు తమ స్పందనను తెలియజేయాల్సి

## భారత్, ఫ్రాన్స్ కీలక ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

నెలకొన్న సమయంలో కొద్దిరోజుల క్రితమే ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదించడం గమనార్హం. ఈ రాఫెల్ మెరైన్ జెట్స్ స్వదేశీ విమాన వాహక నౌక విక్రాంత్ నుంచి పని చేయనున్నాయి. 22 సింగిల్-సీట్ రాఫెల్-ఎం జెట్లు, నాలుగు ట్విన్-సీట్ ట్రైనర్లు, కొన్ని ఆయుధాలు, సిమ్యులేటర్లు, ఐదు సంవత్సరాల పనితీరు-ఆధారిత లాజిస్టిక్స్ సపోర్ట్ లాంటి అంశాలు ఇరు దేశాల కుదుర్చుకున్న ఒప్పందంలో పొందుపరిచి ఉన్నాయి. ఈ 26 రాఫెల్-ఎం యుద్ధ విమానాలు, ఒప్పందం కుదుర్చుకున్న 37 నుంచి 65 నెలల్లో డెలివరీ అవుతాయి. అంటే దాదాపుగా 2031వ సంవత్సరం నాటికీ డెలివరీ కానున్నాయి. ఇక ఒప్పందం ప్రకారం.. మొత్తం ఖర్చులో భారతదేశం మొదట 15 శాతం ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించనుంది.

## భూ భారతి రైతులకు శ్రీరామరక్ష




మొదటిపేజీ తరువాయి

శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్ల గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తున్నామని, జూన్ 2 నాటికి వీటన్నిన్ని సమస్యలు పరిష్కరించి, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు వివరించారు. భూ యజమా నులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సీసీఎల్ఏ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. సీసీఎల్ఏ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసర మైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ ,గ్రామ పరిపాలనాధికారులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూస్తామని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# పాక్ పౌరులకు ముగిసిన డెడ్ లైన్

మందిలో సినిమా ఇండస్ట్రీ, మెడికల్, జర్నలిజం, వ్యక్తిగత పనుల కోసం మహారాష్ట్రకు వచ్చిన వారు ఉన్నారట. వీరిలో కొందరు గత 8 నుంచి 10 ఏళ్లుగా మన దేశంలోనే ఉంటున్నా రు.కాగా..తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 250 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు లెక్క తేల్చారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 208 మంది, సైబరాబాద్ పరిధిలో 39 మంది, రాచకొండ పరిధిలో ముగ్గురు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందులో పర్యాటక వీసాలపై వచ్చిన వారి సంఖ్య స్వల్పమే. ఎక్కువ మంది దీర్ఘకాలిక వీసాలపై ఉంటున్నారు. మినహాయింపు ఉన్న వారు, దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు మినహా మిగతా వారంతా గడువులోగా పాకిస్థాన్ వెళ్లిపోవాలని డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీ చేశారు.

మొదటిపేజీ తరువాయి




# పిల్లలు పాక్ కు.. తల్లి భారత్ లోనే..

మొదటిపేజీ తరువాయి

దూరమై రుఖ్సార్ తీవ్ర ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే, రుఖ్సార్ భారత పౌరురాలు కాగా, ఆమె భర్త, నలుగురు పిల్లలు పాకిస్థాన్ పౌరులు. దాదాపు 13 ఏళ్ల తర్వాత రుఖ్సార్ ఇటీవల ఢిల్లీలోని తన తల్లిని చూసేందుకు భారత్ వచ్చారు. తిరిగి పాకిస్థాన్‌లోని తన పిల్లలు, భర్త వద్దకు వెళ్లేందుకు అటారీ సరిహద్దుకు చేరుకున్నారు. అయితే, రుఖ్సార్ వద్ద భారత పాస్‌పోర్ట్ ఉండగా, ఆమె పిల్లల వద్ద పాకిస్థానీ పాస్‌పోర్టులు ఉన్నాయి. ఈ కారణంగా, పాక్ అధికారులు పిల్లలను వారి తండ్రితో పాటు తమ దేశంలోకి అనుమతించారు కానీ, భారత పాస్‌పోర్ట్ ఉన్న రుఖ్సార్ ప్రవేశానికి మాత్రం నిరాకరించారు. దీంతో తన నలుగురు పిల్లలు, ముఖ్యంగా మూడేళ్ల చిన్న కుమార్తెకు దూరంగా రుఖ్సార్ సరిహద్దు వద్దే నిలిచిపోవాల్సి వచ్చింది. కళ్లముందే పిల్లలు పాకిస్థాన్ వెళ్లిపోవడం, తాను మాత్రం ఇక్కడ ఒంటరిగా మిగిలిపోవడంతో ఆమె కన్నీరుమున్నీరయ్యారు. 'నాకు నలుగురు పిల్లలు. చిన్న పాప వయసు కేవలం మూడేళ్లే. వాళ్లంతా వాళ్ల నాన్నతో కలిసి పాకిస్థాన్ వెళ్లిపోయారు. తల్లిని అయిన నేను లేకుండా నా బిడ్డలు ఎలా ఉండగలరు? వారి ఆలనాపాలనా చూడటానికి నేను కావాలి కదా? నేను నా పిల్లలతో ఉండాలి" అంటూ రుఖ్సార్ తన ఆవేదన వెళ్లగక్కారు. "పదమూడేళ్ల తర్వాత మా అమ్మను చూడ్డానికి వచ్చాను. కానీ ఇప్పుడు ఇలా సరిహద్దులో చిక్కుకుపోయాను. నా పిల్లలు పాకిస్థాన్‌లో ఉన్నారు. వారికి దూరంగా నేను ఉండలేను. దయచేసి నన్ను నా పిల్లల వద్దకు, నా భర్త వద్దకు పాకిస్థాన్ పంపించండి. నేను వారిని చూసుకోవాలి" అని ఆమె భారత ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



# కేసీఆర్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

మొదటిపేజీ తరువాయి

ఇన్‌చార్జిగా దిగ్విజయ్ సింగ్ ఉన్నారు. ఈ సమావేశం అనంతరం శాంతి చర్చలపై మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గతంలో శాంతి చర్చలు జరిగినప్పటి విషయాలను అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఈ విషయంపై కేకే, జానారెడ్డి, దిగ్విజయ్ సింగ్‌లతో చర్చించినట్లు తెలిపారు. జాతీయ పార్టీలో జాతీయ విధానం ఉంటుందని స్పష్టం చేశారు. కగార్ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. వరంగల్ లో జరిగిన కేసీఆర్ సభపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టత లేదని, అభద్రతా భావంతో అక్కసు వెళ్లగక్కారని ఆరోపించారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా బీఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కేసీఆర్, మోదీ తమ అవసరాలకు అనుగుణంగా మాటలు మారుస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి, తనకు గ్యాప్ ఉందన్న చర్చలో వాస్తవం లేదని, అయితే తమ సంబంధాన్ని బయటి ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం లేదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరు ఎమ్మెల్యేలు ఎంత చెప్పినా హైదరాబాద్‌లోనే టైమ్ పాస్ చేస్తున్నారని, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో ఓపికగా ఉంటేనే పదవులు వస్తాయని, తొందరపడి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సస్పెండ్ చేస్తారని హెచ్చరించారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

విభాగంలో దాదాపు 12 వేల వరకు ఖాళీలు ఉంటాయని అంచనా. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే ప్రతిపాదనలు పంపేందుకు బోర్డు అధికారులు సిద్ధంగా ఉన్నారు. గత కొంతకాలంగా పోలీసుశాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నా.. పదవీ విరమణ ద్వారా ఏర్పడుతున్న ఖాళీలనే భర్తీ చేస్తున్నారు. 2007లో బుంబినీపార్కు, గోకుల్‌చాట్ వద్ద బాంబు పేలుళ్ల జరిగాక పోలీసు శాఖను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఒకేసారి 35 వేల పోస్టులను భర్తీ చేయాలని భావించింది. కానీ ఒకేసారి ఇన్ని పోస్టులను భర్తీ చేయడం అసాధ్యం. అందుకే విడతలుగా పోలీస్ శాఖలో నియామకాలు చేపడుతున్నారు. అయితే కొన్ని సకాలంలో భర్తీ చేసినా.. కొన్ని రిక్రూట్‌మెంట్‌లు మాత్రం వివిధ కారణాలతో వాయిదా పడుతున్నాయి. చివరిసారిగా తెలంగాణలో పోలీస్ నియామకాలు 2022 సంవత్సరంలో పూర్తి చేసింది. నాటి నోటిఫికేషన్‌లో మొత్తం17 వేల పోస్టులను తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి భర్తీ చేసింది. 2022లో చేపట్టిన నియామక ప్రక్రియలో ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 2024లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు




మొదటిపేజీ తరువాయి

అందజేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా మరోసారి భారీ ఎత్తున పోలీస్ నియామకాల భర్తీకి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. కానిస్టేబుల్, ఎస్సై స్థాయి పోస్టులు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 వేల వరకు ఖాళీలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పోస్టులు మరికాస్త పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచుతూ 2021 ఏప్రిల్‌లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో ఆ ఏడాది పదవీ విరమణ చేయాల్సి వారు 2024 మార్చి వరకు పొడిగించారు. 2024 ఏప్రిల్ నుంచి మళ్లీ ఉద్యోగ విరమణలు ప్రారంభమైనాయి. ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తే.. వెంటనే నియామక ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి కూడా సిద్ధంగా ఉంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సమాజంలో...

# వైద్య విద్యకు మంచి భవిష్యత్తు

- పేద రోగులకు సేవలు అందిస్తేనే గౌరవం గుర్తింపు
- రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య సేవలు అందించాలి
- ప్రపంచంలో మరణం లేనిది విద్యా వైద్యం మాత్రమే
- కేఎన్ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 28 : సమాజంలో అత్యంత ఆధరణ కలిగిన వైద్య విద్యకు మంచి భవిష్యత్తు ఉండగా, ప్రపంచంలో మరణం లేనిది విద్యా, వైద్యం మాత్రమేనని కేఎన్ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా లక్ష్మక్క పల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ యాకయ్య అధ్యక్షతన జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో గ్రామీణ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కటి సేవలందిస్తే సమాజంలో గౌరవం గుర్తింపు దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్వీఎం ట్రస్టు నయా పైసా ఆశించకుండా ప్రజా వైద్యశాలగా గుర్తింపు తెచ్చుకుంటూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు ప్రశంసించారు. అయితే వైద్య విద్య గ్రాడ్యుయేషన్ తో ముగియదని స్పష్టం చేస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పరిశోధన, ఉత్తమ పద్ధతి, పురోగతితో జ్ఞానం, నైపుణ్యత పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. నిరంతరం వినూత్న విధానాలు, వ్యూహాలను అన్వేషిస్తూ సవాళ్లను అధిగమించడంపై దృష్టి పెట్టాలని, తద్వారా చక్కటి ఫలితాన్ని సాధిస్తారని తెలిపారు. నిరంతర విద్యార్థిగా గ్రాడ్యుయేట్ వైద్యులు భావిస్తూ ఆరోగ్య నిపుణుల సలహాలు స్వీకరించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పద్ధతులు, ఆధునిక అభ్యసన విధానాలపై వైద్య విద్య ఆధారపడి ఉండగా, మెరికల్లాంటి శిక్షకులు, చక్కటి వసతులు, బోధన, నైపుణ్యత కలిగిన ఆర్వీఎం మెడికల్ కళాశాల అగ్రశ్రేణి వైద్యులుగా తీర్చిదిద్దుతున్న ఘనత దక్కించుకుంటున్నట్లు చెప్పారు. కాగా వైద్య విద్యార్థులు సురక్షిత, నియంత్రిత వాతావరణంలో క్లినికల్ నైపుణ్యత సాధించాలని ఆకాంక్షించారు. వైద్య విద్య, నాణ్యత, సామర్థ్య ఆధారిత విధానంపై ఆర్వీఎం దృష్టి సారించి ఆనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నట్లు తెలిపారు. వైద్య విద్య ప్రమాణాలు, బోధన పద్ధతులు, నిష్టాతులైన నిపుణులతో కూడిన మెడికల్ కళాశాలలు నెలకొన్న పోటీ తత్వంలో దూసుకెళ్తాయని, తల్లిదండ్రులు వాటిని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. అయితే తమ పిల్లలు డాక్టర్లు కావాలో...? మంచి డాక్టర్లుగా గుర్తింపు పొందాలో...? తల్లిదండ్రులు ఎంచుకోవాలని కోరారు. సమాజ భవిష్యత్తును నిర్దేశిస్తున్న వైద్య విద్యతో ఆరోగ్యకర వాతావరణ నెలకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న గజ్వేల్ షీటీమ్ బృందం

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. - అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 28 : గజ్వేల్ పట్టణంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్, తదితరులు ఉన్నారు.

# మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలి

- రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలి
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి హెచ్ పి డీజీఎం వి మదన్ నాయక్‌కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు
- పెహల్గాం అమరులకు నివాళులు




తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలనీ కోరుతూ సోమవారం నాడు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి హెచ్ పి డీజీఎం వి మదన్ నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితనీ గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వేతనాలు పెరగక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేటి తరుణంలో వేతనాల పెంపు అనివార్యం అని రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను, మక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి.సివిల్ మేస్త్రిలను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలి.కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలి.సంక్షేమ పథకాలు అమలు చేయాలి.ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు పిఎఫ్ లెక్కలు చూపాలి పెండింగ్ పెన్షన్ అమలు చేయాలి రక్షణ పరికరాలు యూనిఫామ్ ఇప్పించాలి.అదేవిధంగా రేపు అనగా మంగళవారం సాయంత్రం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) మరియు హెచ్ఎంఎస్ సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న చలో జిఎం ఆఫీస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కాంట్రాక్ట్ కార్మికులను కోరారు. ఈ మేరకు ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు కూడా ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు టెర్రరిస్టుల దాడిలో అమరులైన పెహల్గాం మృతులకు నివాళు లర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, సంజీవ రావు, ఆర్ లింగయ్య, తోడేటి వీర భద్రం, లక్ష్మీనారాయణ, నాగేష్, సాంబయ్య, ఆనంద్, చలపతి, కృష్ణ, వై వెంకన్న, జాన్, దేగల సతీష్, నాగేశ్వరరావు, ఏలియా, టీకియా, నరసింహారావు, వెంకటయ్య, అరుణ, శ్రీలత, దుర్గ మరియు రైల్వే కాంట్రాక్ట్ రైల్వే కార్మికులు కె రవికుమార్, కే గురుమూర్తి, కె వీర్రాజు, వి శంకర్, ఎం సాంబశివరావు, ఎం వెంకటేశ్వర్లు, ఐ గోపి, జి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి.

తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 28 : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమరులైన వారికి నివాళిగా ఏఐసీసీ ఆదేశాల మేరకు చిన్న కోడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు, ఇటువంటి సమయంలో పార్టీలకు, పార్టీ సిద్ధాంతాలకు అతీతంగా, దేశం లోని 140 కోట్ల మంది ఏకధాటిగా ఉండి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని అన్నారు ఇలాంటీ కిరాతక చర్యలకు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు అని అన్నారు ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ గారి వెంబడి ఉంటామని గౌరవ ముఖ్య మంత్రి గారు తెలిపారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజల తరపున ప్రగాఢ సంతాపం తెలుపుతూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



# సంపాదకీయం

సాగునీటి వివక్షతపై
ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

వలస పాలకుల స్వార్ధ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హెూదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939–2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలిసారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవరావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధిలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరిం గులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజ నీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు. 2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజ నీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు–నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంతకాలం ఆనారో గ్యానికి గుర్తై, 2017 ఏప్రిల్ 29న

హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

# బిఆర్ఎస్ రజోత్సవ సభను భారీ ఎత్తున విజయవంతం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు :

**– గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 28 : గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ రజతోత్సవ సభకు గజ్వేల్ నియోజకవర్గం నుండి ప్రతి పల్లె నుండి ప్రతి వాడనుండి పెద్ద ఎత్తున కదిలి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు గులాబీ సైనికులు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి. టిఆర్ఎస్ రజతోత్సవ సభ దాదాపు కనివిని ఎరుగని రీతిలో 10 లక్షల మంది ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది అన్నారు . ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసారన్నారు. సభ పెద్ద ఎత్తున విజయవంతమైందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్నా వ్యతిరేకతకు ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున దీనికి నిదర్శనమే బిఆర్ఎస్ రజతోత్సవ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ఫెయిల్ అయినారని తెలిపారు. నిన్నటి సభ ప్రభుత్వం విఫలమైనది అని చెప్పడానికి నిదర్శనం అన్నారు రోడ్లన్నీ దిగ్బంధమయ్యాయని తెలిపారు. కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకి ఇప్పుడైనా కనువిప్పు కలగాలన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అమలు కానీ 420 హామీలను ఆరు గారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే ప్రజలు కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనివ్వకుండా తరిమిస్తారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు సీతక్క, పొంగులేటి సుధాకర్ రెడ్డి పొన్నం ప్రభాకర్ జూపల్లి కృష్ణారావు కెసిఆర్ గారిపై నిన్నటి సభపై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని రాజకీయాల పట్ల అవగాహన లేదని ఆయన ఒక వ్యాపార వెత్త అని డబ్బులతో మంత్రి పదవులను కొనుక్కొని ఎమ్మెల్యేలను కొనుక్కొని రాజకీయం చేయడం మానుకోవాలని హెచ్చరించారు,ప్రజలకు పట్ల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 13వేల గ్రామపంచాయతీలలో వారి శుద్ధ కార్మికుల జీతాలు పెండింగ్లో ఉన్నాయని గ్రామాలు అభివృద్ధి జరగక దివాలా తీస్తున్నాయని, అపరిశుభ్ర గ్రామాలుగా మారాయని, గ్రామాలలో పారిశుధ్యం పడకేసిందన్నారు అభివృద్ధి జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వాటిపై మంత్రి సీతక్క దృష్టి పెట్టి తన మంత్రి పదవికి న్యాయం చేయాలని ప్రజల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఇతవు పలికారు కానీ కెసిఆర్ పై నిన్నటి సవపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ మంత్రులకు లేదన్నారు కాంగ్రెస్ మంత్రులు కేసీఆర్ని విమర్శించే ముందు తమ స్థాయి ఏందో తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు కేసీఆర్ కాలిగోటికి కూడా కాంగ్రెస్ మంత్రులు సరిపోరన్నారు. కెసిఆర్ అంటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడని కేసీఆర్ అంటే ఒక శక్తి అని కెసిఆర్ అంటే బ్రాండ్ అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కనిపిస్తుందన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దివాళి అంచుల్లోకి తీసుకెళ్లిందని మండిపడ్డారు . మంత్రులు హెలికాప్టర్లలో వచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. గ్రామాలలో మంచినీళ్లు వస్తలేవని, సక్రమంగా కరెంటు వస్తలేదని, రైతుల పండించిన పంటలను ప్రభుత్వం కొనడం లేదని, రైతుబంధు రావడంలేదని, పెన్షన్లు రావడంలేదని లేదని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటి కాదు అన్ని రంగాలలో ఫెయిల్ అయిందని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో దాదాపు 1000 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆర్డిఓ ఆఫీస్ లో ఉండగా వాటిని మంత్రి కొండా సురేఖ టైం ఇవ్వకపోవడంతో పంచకుండా కళ్యాణి లక్ష్మి లబ్ధిదారులకు ఇవ్వకుండా లబ్ధిదారులకు ఇబ్బందుల గురి చేస్తున్నారని తెలిపారు ఇప్పటికైనా కేసీఆర్ సంతకాలు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు నలుగురు మంత్రులు కెసిఆర్ పై మాట్లాడే ముందు మీకున్న శాఖలపై మీకు అవగాహన లేదని మీ శాఖలను మీరు సక్రమంగా నిర్వహించడం లేదని మండిపడ్డారు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు విరాళాలు సేకరించి హక్కు ఉంటది అన్నారు మీ కాంగ్రెస్ పార్టీలో లేదా అని ప్రశ్నించారు ఆ విషయం తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. మీలాగా కమిషన్లు దండుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఖజానాను ఢిల్లీకి మూటలు మోసే గులాములు మీరు అని మండిపడ్డారు. మీకు కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. అవగాహన లేని మాటలు మంత్రులు మాట్లాడవద్దని హెచ్చరించారు. మీరు ఈరోజు గజ్వేల్ పర్యటనకు వచ్చారు కదా గతంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం కోసం గతంలోని కేసీఆర్ ప్రభుత్వం దాదాపు పెండింగ్ పనుల కోసం 180 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు కానీ మీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గజ్వేల్ నియోజకవర్గం 180 నిధులను కొడంగల్ నియోజకవర్గనికి తరలించడం జరిగిందన్నారు గజ్వేల్ నియోజకవర్గం లోని ఆర్ అండ్ బి మిషన్ భగీరథ ఆఫీసులను ఇక్కడి నుంచి తరలించడం జరిగిందన్నారు మీకు చేతనైతే గతంలో కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 180 కోట్ల రూపాయల నిధులను వెంటనే మంజూరు చేయాలని గజ్వేల్ పర్యటనకు వచ్చిన మంత్రులను డిమాండ్ చేశారు. ఆరెండర్ కాలనీలో మిగిలిన ఐదు శాతం ప్యాకేజీలను వెంటనే ఆరెండర్ కాలనీ వాసులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మేరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, రాష్ట్ర నాయకుడు ఖాజా విరాసత్ అలీ, మాజీ కౌన్సిలర్లు, గోపాల్ రెడ్డి మరికంటి కనకయ్య, అత్తెలి శ్రీనివాస్, మల్లేశం, సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, మద్ది రాజిరెడ్డి, భూపాల్ రెడ్డి ,అహ్మద్, స్వామి చారి తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్లో నిర్వహించినా ఇండో- నేపాల్ ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్ షిప్ లో జనగాం జిల్లా కు చెందిన అబ్బాస్ టైక్వాండో అకాడమీ స్టూడెంట్స్ ప్రతిభ

తొలిఅడుగు, జనగాం, ఏప్రిల్ 28 : 27/04/2025 రోజున హైదరాబాద్లో నిర్వహించినా ఇండో– నేపాల్ ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్లో జనగాం జిల్లా కు చెందిన అబ్బాస్ టైక్వాండో అకాడమీ స్టూడెంట్స్ పాల్గొని మెడల్స్ సాధించారు. ముఖ్యఅతిథిగా 30 టైమ్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. జనగాం జిల్లా టైక్వాండో గౌరవ అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి . మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ మెడల్ సాధించినందుకు కంగ్రాట్యులేషన్ తెలియజేశారు అలానే ఇంకా మంచి మెడల్ సాధించి మంచి పేరు తెచ్చుకోవాలి అని తెలియజేశారు. మాస్టర్ ఎండి.అబ్బాస్ మాట్లాడుతూ ఓపెన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. గోల్డ్ మెడల్ గెలుపొందిన విద్యార్థులు:– బానోతు సంతోష్, శివాని, రుద్ర. సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు:– మన్విత్, సుప్రియ, వైవిజ్ఞ. బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు:– దేవాన్ష్, రోహిత్. టైక్వాండో కోచ్లు మెరుగు క్రాంతి, సిహెచ్ అనూష, సిహెచ్ అఖిల, చిన్నాల మణిదీప్, తదితరులు పాల్గొన్నారు. నాకు సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.






# హుజురాబాద్ కోర్టులో హాజరైన సీనియర్ నికార్సయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 28 : ఈరోజు హుజురాబాద్ కోర్టులో హాజరైన సీనియర్ నికార్సయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు , ఎన్నో ధర్నా లు , ఎన్నో రాస్తారోకోలు, ఎన్నో దీక్షలు, చేసిన కాంగ్రెస్ నాయకుల మీద అక్రమ కేసులు, బైండోవర్ లు రోజు కోర్టు మెట్లు ఎక్కడమే ఆనవాయితీగా మారింది. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలలో బాగంగా అప్పటి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రస్తుత %మీజ% బల్మూర్ వెంకట్ గారి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. అందులో భాగంగానే ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు ఈరోజు హుజూరాబాద్ కోర్టులో హాజరు కావడం జరిగింది.%దీ=ా% ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుకు కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ దేశిని అయిలయ్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న,%వీణ%.సలీం, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సెల్. అఫ్సర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సొల్లు బాబు, హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్




అధ్యక్షురాలు వేముల పుష్ప లత, జిల్లా మహిళా నాయకులు అలేటి సుశీల, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కోడెం రజిత,మహేశ్వరీ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన కేటిఆర్..

- బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా తనకు ఇచ్చిన పనిని పూర్తి చేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..
- బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : వరంగల్ లోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన హుస్నాబాద్ మరియు ఇతర కార్యక్రమాల ఏర్పాటులో చేయాల్సిన కొన్ని పనులను చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డికి సూచించారు.ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పిన పనిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దగ్గరుండి పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే మరిన్ని కార్యక్రమాల ఏర్పాటులో చురుకుగా పాల్గొనలని అభినందిస్తూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిర్వధించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు..




# కేసీఆర్ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు..

- 14 నెలల్లోనే ప్రజల నమ్మకం కోల్పోయిన కాంగ్రెస్..
- ప్రజలకు నిజమైన అభివృద్ధి కావాలి అంటే ఒక్కటే మార్గం బీజేపి..
- బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : ఈరోజు వరంగల్‌లో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ చేసిన ప్రసంగం, ఆయన భయాన్ని స్పష్టంగా చూపిస్తుంది. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న నాయకుడు, ఇప్పుడు మళ్లీ పాత మాటలు చెబుతూ తన వైఫల్యాలను దాచే ప్రయత్నం చేస్తున్నాడు. కాంగ్రెస్‌ను నెంబర్ వన్ విలన్ అని ప్రచారం చేయాలని చూస్తూ, తన చేసిన నేరాలను మరచిపోయారు.తెలంగాణ ప్రజలకు మరువలేని నిజం - కేసీఆర్ పాలనలోనే లక్షలాది రైతులు అప్పుల ఊబిలో పడి ప్రాణాలు తీసుకున్నారు. యువత ఉద్యోగ అవకాశాల కోసం ఆశగా ఎదురు చూస్తూ చివరికి నిరాశతో మిగిలారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పేర్లతో వేల కోట్ల రూపాయలు గల్లంతయ్యాయి. పాలన అనేది కుటుంబ పరిమితిలో మాత్రమే మిగిలి, ప్రజలకు తగిన న్యాయం జరగలేదు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టింది. రాష్ట్ర అభివృద్ధి పేరుతో అప్పుల గుట్టకెక్కించి, పథకాల పేరుతో మోసం చేసి వెళ్లిపోయారు.ఇప్పుడు 14 నెలలుగా కాంగ్రెస్ కూడా అదే మార్గాన్ని అనుసరిస్తోంది. రైతులకు ఉచిత కరెంట్ హామీలు ఇచ్చినా, సరిగ్గా అమలు చేయలేకపోయారు. పెన్షన్ల విషయంలో వృద్ధులకు ద్రోహం చేశారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా, లబ్దిపొందిందేమీ లేదు. మద్య మాఫియా తిరిగి బలపడింది, రాష్ట్రం శాంతిభద్రతల పరంగా వెనుకడుగు వేసింది. రైతు భరోసా, రుణ మాఫీ వంటి వాగ్దానాలు ఇప్పటికీ నెరవేరలేదు.తెలంగాణ ప్రజలు ఇప్పుడు స్పష్టంగా గమనిస్తున్నారుబీఆర్ఎస్ మోసం చేసింది, కాంగ్రెస్ మోసం కొనసాగిస్తోంది. ఒకదానికి ప్రత్యామ్నాయంగా మరోదాన్ని ప్రజలు ఎన్నుకోవడం కాదు. తెలంగాణ ప్రజలు కొత్త దిశగా, నిజమైన అభివృద్ధి మార్గంలో నడవాలని ఆశిస్తున్నారు. అదే మార్గం బీజేపీ మార్గం.బీజేపీ మాత్రమే తెలంగాణకు పారదర్శకమైన పాలనను, రైతుకు న్యాయాన్ని, యువతకు అవకాశాలను, మహిళలకు భద్రతను, రాష్ట్రానికి నిస్వార్ధ అభివృద్ధిని అందించగలదు.తెలంగాణను మళ్లీ మోసపుచేయాలనుకునే కుట్రలకు ప్రజలు బలికిపోరు. రాబోయే రోజుల్లో ప్రజలు తమ బలాన్ని చూపించి, బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి, తెలంగాణను నిజమైన ప్రగతి మార్గంలో నడిపిస్తారని మేము గట్టి విశ్వాసం వ్యక్తం చేస్తున్నాం..



# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభను చాటిన గ్రామీణ ప్రగతి స్కాలర్స్..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వారు గ్రామీణ ప్రగతి స్కాలర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా గత సంవత్సరంలో 21 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికీ ఇంటర్ మొదటి సంవత్సరం నుండి ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి అయేవరకు ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయల వరకు ఆరు సంవత్సరాలు స్కాలర్షిప్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. అందులో 16 మంది విద్యార్థులు ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాసారు, మిగతా విద్యార్థులు పాలిటెక్నిక్ మరియు %×××% కోర్సులు చేస్తున్నారు. ఈ వారంలో వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నూటికి నూరు శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఎక్కువ మంది విద్యార్థులు 90% పైన మార్కులు తెచ్చుకోవడం జరిగింది. ఇందులో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర టాపర్స్‌గా నిలిచి ప్రతిభను చాటుకున్నారు. కమ్మరి మణి దీపక్ 468/470 మరియు మనుసాని శణ్ముఖ ప్రియా 466/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ విద్యార్థులందరూ గ్రామీణ ప్రాంతాల



నుంచి వచ్చి అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలోను రికార్డు సాధించినందుకు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది విద్యార్థులకి, తల్లిదండ్రులకి మరియు ఉపాధ్యాయులకి అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేసారు..

# లైట్లకు పూజ చేశారు.. హెూర్డింగ్లకు జై కొట్టారు..

- సిన్ కట్ చేస్తే అంత సైలెంట్ అయ్యారు.. పురపాలికలో ఫ్లెక్సీలకు తావే లేదు..
- నిబంధలు బేకతారు చేసిన యాడ్ ఏజెన్సీ..
- రాత్రికి రాత్రే హెూర్డింగ్ బోర్డల ఏర్పట్లకు స్వీకారం..





తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : లైట్ల లైట్ తీసుకో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు. లైట్లను ఏర్పాటు చేస్తే ఏమొస్తుంది లైట్ గా వెలుగు తప్ప. అదే హెూర్డింగ్లను ఏర్పాటు చేస్తే తమకు ఎలాంటి కనికరం లేకుండా కాసుల వర్షం కురిపిస్తుందన్న ఆశ చూపారో ఏమో యాడ్ ఏజెన్సీ నిర్వాహకులు అదే తడువుగా రాత్రికి రాత్రే తమ తడాఖా చూపుతూ హెూర్డింగ్ బోర్డులను ఏర్పాటు చేసేశారు..షాద్ నగర్ జడ్చర్ల పాత జాతీయ రహదారి కి కొత్త కళ తెచ్చిన నాయకులు హైవే రోడ్డు పై లైట్ల ఏర్పాటు పనులకు పూజలు చేసి కొత్త వెలుగులు తెద్దామనుకున్నారు.. తీరా బ్యాక్ డ్రాప్ లో ఎవరు కథ నడిపారో కానీ లైట్ల ఏర్పాటును లైట్ గా తీసుకొని అడ్వర్టైజింగ్ బోర్డ్ లో ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం మున్సిపాలిటీల్లో హెూర్డింగ్ల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ నిబంధనలు ఉల్లంఘించిన యాడ్ ఏజెన్సీ నిర్వాహకులు రాజకీయ ప్రోద్బలంతో ఆర్ అండ్ బి (%=ఒదీ% ) ఇన్వాల్మెంట్ లో హాడావిడిగా రాత్రికి రాత్రే లైట్ల ఏర్పాటును లైట్ గా పక్కన పెడుతూ పెద్దపెద్ద హెూర్డింగ్ బోర్డులకు ప్రియరిటీ నిస్తూ వాటిని అమర్చడం కొసమెరుపు.. చూడాలి మరి పాలకులకు అధికారులకు పైసలు వచ్చేదాని పై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమాని కై రోడ్డు పై వెలుగులు నిపడంలో లేదనడానికి నిదర్శనంగా మారింది హెూర్డింగ్ ఏర్పాట్ల వ్యవహారం.. చూద్దాం హెూర్డింగ్ కథ ఎలాంటి మలుపు తిరుగుతుంది అధికారుల యాక్షన్ ఎలా ఉంటుంది వెయిట్ అండ్ వాచ్..

# మా ఆర్థిక వ్యవస్థ భేష్ పెట్టుబడులతో రండి ఆర్‌బీఐ గవర్నర్

తొలి అడుగు కొన్ని సమస్యలున్నా, భారత ఆర్థిక వ్యవస్థ భవిష్యత్‌కు ఢోకా లేదని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్‌లో పెట్టుబడులుపెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా పారిశ్రామిక వర్గాలను కోరారు. సిఐఐ-భారత అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ అంతర్జాతీయ ఫైనాన్షియల్ మా ర్కెట్లలో



ఆటుపోట్లు, అనిశ్చితి ఉన్నా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా భారత్ 6.5 శాతం వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో మరే దేశ జీడీపీ ఈ స్థాయిలో పెరిగే అవకాశం లేదని చెప్పార్ను. స్థిరమైన ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని చెప్పారు. దీర్ఘకాలిక లాభాలు, అవకాశాలు కోరుకునే పారిశ్రామికవేత్తలకు భారత్ చక్కటి మార్కెట్ అని స్పష్టం చేశారు. భాగస్వామి కూడా : విదేశీ పెట్టుబడులకు భారత్ గమ్య స్థానమేగాక, వారి ఐశ్వర్యంలోనూ భాగస్వామిగా ఉంటుందని మల్హోత్రా అన్నా రు. ఈ భాగస్వామ్యం భారత భవిష్యత్‌నే గాక ప్రపంచ భవిష్యత్‌నూ మార్చివేస్తుందన్నారు. 2010-19 మధ్యకాలంలో భారత జీడీపీ ఏటా సగటున 6.6 శాతం చొప్పున పెరిగితే గత నాలుగేళ్లలో ఏటా సగటున 8.2 శాతం వృద్ధిరేటు సా?ధించిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవిర్భవించబోతోందని చెప్పారు

## పల్లె ప్రతి ఇంటికీ బీజేపీ పథకాల మంత్రం - గావ్ చలో బస్తీ చలో విజయం..

**- ముఖ్య అతిధిలుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి..**




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : బీజేపీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో విట్యాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన తెచ్చుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య పాలమూరు విశ్వం వర్ధన్ రెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజోపయోగ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పాలన అంటేనే పేదల పక్షపాతం, అభివృద్ధి, పారదర్శకత. ప్రతి పేద కుటుంబం న్యాయమైన హక్కులు పొందేలా మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది" అని అన్నారు.అలాగే, గ్రామ ప్రజలకు మోదీ సంకల్పాన్ని వివరించి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుతోనే నిజమైన ప్రజాస్వామ్యం రావచ్చని హామీ ఇచ్చారు.అతిథులు గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. రిజిష్టర్ తనిఖీ చేసి, చిన్నపిల్లల ఆరోగ్యం, మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రశాంత్ కురుమయ్య, శ్రీనివాస్, గణేష్, నర్సింలు, శివశంకర్, హనుమంతు, వెంకటేష్, విశ్వం, యాదయ్య, రవి, రాజు, టీక్యా నాయక్, హర్యా, నర్సింలు పాషా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పల్లె ప్రతి గదిలో బీజేపీ గొంతు వినిపించే దిశగా కార్యకర్తలు ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు. "గావ్ చలో - బస్తీ చలో" కార్యక్రమం గ్రామ ప్రజల్లో బలమైన విశ్వాసం నూరిపోసింది..

## ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ ఉద్యోగుల వైఖరి మారలేదు

**- యూత్ కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్**




తొలి అడుగు దినపత్రిక పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట డివిజన్ సర్పంచుల కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకుని ఒక సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని జియో పాస్ చేసి చిన్నకోడూరులో సబ్ డివిజన్ పెట్టారు. ఇందులో నారాయణరావుపేట

మండల్%ు% బెజ్జంకి మండల్%ు% చిన్నకోడూరు మండల్ ఈ మూడు మండలాలు వస్తాయి. ఇక్కడ నియమించిన ఉప కార్య నిర్వాహక సిబ్బంది మొత్తం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ (సిద్దిపేట్ ) లో పని చేస్తున్నారు. చిన్న కోదూరులో పనిచేయకుండా ఈ మూడు మండలాల సర్పంచులను కాంట్రాక్టర్లను పిలిపించుకొని వాళ్లకు పని చేస్తున్నారు. ఇది పేరుకే చిన్నకోడూరులో సబ్ డివిజన్ ఆఫీస్ ఎక్కడ %ణజుజు ా=, ాూజు. జీూ. జీూ%. అటెండర్ వీళ్ళందరూ ఆఫీసులో పని చెయ్యాలి కానీ గత మూడు సంవత్సరాల నుండి ఆఫీసుకు తాళం వేసి ఉంటుంది. ప్రభుత్వాలు మారిన మీ వైఖరి మారకపోవడంతో ఈరోజు జిల్లా కలెక్టర్ గారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఫిషర్ మాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్. మైనార్టీ సెల్ చిన్నకోడూరు మండల ప్రధాన కార్యదర్శి ఎండి సలీం

## ప్రైవేట్ టెలికాంలకు ధీటుగా బిఎస్ఎన్ఎల్..

**- వినియోగదారుల సమస్యలకు వెంటనే పరిష్కారాలు..**
**- వినియోగదారుల సమస్యల పరిష్కారములు నిమిత్తమై ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు..**
**- ఒకేసారి ఆరు నెలల ఇంటర్నెట్ బిల్లు చెల్లిస్తే రూటర్ ఫ్రీ..**




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యాలు ఎదురైనా వెంటనే సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో చర్యలను చేపట్టినట్టు బిఎస్ఎన్ఎల్ అధికారి డిజియం జి.వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం షాద్ నగర్ పట్టణం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా బిఎస్ఎన్ఎల్ అధికారులు టెంట్ ఏర్పాటు చేసి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కస్టమర్లకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకుని వెంటనే వారి యొక్క సమస్యలను పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా బిఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బిఎస్ఎన్ఎల్ సేవలు అందాలని దృక్పథంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నేడు టెలికాం రంగంలో ప్రైవేట్ రంగ సంస్థలు ధీటుగా ప్రభుత్వ రంగంలో సేవలు అందాలనే లక్ష్యంతో సమస్య పరిష్కారానికి టెంట్ ను ఏర్పాటు చేసి వినియోగదారుల సమస్యలు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఇంటర్నెట్ సేవలను కూడా అందజేయుటకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఫైబర్ నెట్ ఆరు నెలల బిల్లు చెల్లిస్తే ఉచితంగా ఫైబర్ రూటర్ ను అందజేస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం టెలికాం రంగంలో పోటీ తత్వం మరింతగా పెరుగుతోంది. ఇటీవల జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా కంపెనీలు రీఛార్జ్ ప్లాన్స్ ధరలను భారీగా పెంచిన విషయం తెలిసిందే. ఈ ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ టారిఫ్‌లను 10 నుంచి 15 శాతం పెంచాయి. కానీ ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ మాత్రం తన టారిఫ్ ధరలను ఏ మాత్రం పెంచలేదు. దీంతో జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాల కస్టమర్లు బీఎస్ఎన్ఎల్‌కు మారిపోతున్నారు. తమ సిమ్‌లను పోర్ట్ పెట్టుకుంటున్నారు. అయితే బీఎస్ఎన్ఎల్‌కు వినియోగదారుల సంఖ్య తగ్గినప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం విశ్వాసం కోల్పోలేదన్నారు.

స్వదేశీ సాంకేతికత సిద్ధమైంది..

మరోవైపు ప్రభుత్వ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కస్టమర్ల సంఖ్య షాద్ నగర్ నియోజకవర్గంలో పెరుగుతోందని అధికారులు తెలిపారు. ఇంకా మరిన్ని మంచి సేవలను అందించి కస్టమర్లు పెరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏ.జి.యం జయశ్రీ, ఎస్.డి.ఇ. రాధిక,కిషన్, సునీత,అబ్దుల్ ఖాదర్,అనసూయ,సుశీల ,శివకుమార్ మరియు బి ఎస్ ఎన్ ఎల్ ఫ్రాంచైసీ రాజేందర్ పాల్గొన్నారు..

## వలస ఆదివాసీలని గుర్తించడానికి స్పెషల్ సర్వే

**- చత్తీస్?గఢ్ రాష్ట్రం బస్తర్? నుంచి భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు వచ్చిన ఆఫీసర్లు**
**- ఐటీడీఏ పీవోను కలిసి పరిస్థితిని వివరించిన అసిస్టెంట్? కమిషనర్?**
**- మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య నలిగిపోయి.. ఉపాధి కరవై వలస బాట**
**- జిల్లాలో 27 గ్రామాల్లో 39,175 జనాభా ఉన్నట్లుగా అంచనా**
**- తిరిగి బస్తర్?లోని తమ గ్రామాలకు వచ్చేలా ప్లాన్?..**
**- సర్వేతో వారి అభిప్రాయలపై బస్తర్? కలెక్టర్?కు నివేదిక ఇవ్వనున్న అధికారులు**





తొలిఅడుగు, మణుగూరు,ఏప్రిల్ 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం,చత్తీస్?గఢ్? లోని దండకారణ్యం నుంచి ఆదివాసీల వలసలు రోజురోజుకు పెరుగుతున్నాయి. బస్తర్? అటవీ ప్రాంతం నుంచి వేల సంఖ్యల్లో గొత్తికోయలు బతుకు దెరువుకు ఇతర ప్రాంతాలకు వస్తున్నారు. ప్రధానంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు వచ్చి అడవుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. ఆపరేషన్? కగార్? కారణ ంగా మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య నలిగిపోయి.. ఉపాధి కరవై ఉన్న ఊరును వదిలి వచ్చినవారే చాలా మంది ఉన్నారు. అలాంటి వారిని గుర్తించేందుకు చత్తీస్?గఢ్? సర్కారు రంగంలోకి దిగింది.

బస్తర్? కలెక్టర్? ఆదేశాలతో అసిస్టెంట్ కమిషనర్? కల్యాణ్? సింగ్? శనివారం భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్?ను కలిసి పరిస్థితిని వివరించారు. పనులు లేక, మావోయిస్టులకు భయపడి ఊరు వదిలేసి వచ్చిన వారి వివరాలు సేకరించేందుకు సహకరించాలని ఆయన కోరారు. దీంతో ఐటీడీఏలోని కొందరు ఆఫీసర్లను సర్వే కోసం వారికి కేటాయించారు.

రెండు దశాబ్దాలుగా వలసలు

2004 సంవత్సరం నుంచి చత్తీస్?గఢ్? దండకారణ్యంలో అంతర్యుద్ధం మొదలు కాండంతో వలసలు వేగంగా పెరిగాయి. మావోయిస్టులను నిరోధించేందుకు అక్కడి ప్రభుత్వం మావోయిస్టు వ్యతిరేక సంస్థ 'సల్వాజుడుం'కు సపోర్టు చేయడంతో భద్రతాబలగాలు, సల్వాజుడుం అరాచకాలకు గొత్తికోయలు బెంబేలెత్తిపోయారు. ఊళ్లను తగులబెట్టడం, మావోయిస్టులకు సహకరిస్తున్నారంటూ దారుణంగా హత్య చేయడం లాంటి భయానక వాతావరణంలో బతుకు జీవుడా అంటూ గొత్తికోయలు భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు వలస వచ్చారు. అలా వచ్చిన వారే చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం, మణుగూరు, పాల్వంచ, అశ్వారావుపేట, దమ్మపేట, ఆళ్లపల్లి, టేకులపల్లి, కరకగూడెం, చంద్రుగొండ, గుండాల, పినపాక మండలాల్లోని వాగులు, నదుల వెంబడి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. పోడు కొట్టుకుని వ్యవసాయం చేస్తున్నారు. దాదాపుగా జిల్లాలో 27 గ్రామాల్లో 39,175 జనాభా ఉన్నట్లుగా అంచనా. చాలా మందికి ఇక్కడ ఆధార్?కార్డులు, రేషన్, ఉపాధి హామీ కార్డులు కూడా ఉన్నాయి. వీరి కోసం అంగన్?వాడీ కేంద్రాలు, పాఠశాలలు కూడా నెలకొల్పారు. కాగా వీరికి ఎస్టీ సర్టిఫికెట్ విషయంలోనే వివాదం నెలకొంది. ఇక్కడి ప్రభుత్వం గొత్తికోయలకు ఎస్టీ సర్టిఫికెట్? ఇవ్వడం లేదు. చాలా మంది వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. మిరప కోతలకు వెళు న్నారు. కానీ వారి బతుకుకు ఎలాంటి భరోసా దొరకడం లేదు. పలు ఎన్జీవో సంస్థలు చత్తీస్?గఢ్? సర్కారుకు వీరి అవస్థలు, సమస్యలు వివరించాయి. మావోయిస్టుల ఏరివేత, ఆపరేషన్ కగార్? కారణంగా ప్రస్తుతం బస్తర్? ప్రాంతంలో పరిస్థితులు చక్కబడుతుండడంతో అక్కడి ఆఫీసర్లు వలస ఆదివాసీలను గుర్తించి తమ ప్రాంతాలకు వెళ్లేలా చూసే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం వారిలో ఆశలు రేకెత్తిస్తున్నాయి.

ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం

పీవో రాహుల్?తో సమావేశమై? సర్వే వివరాలను తెలిపాను. వలస గ్రామాల్లోకి వెళ్లి వారితో మాట్లాడుతాం. వారి అభిప్రాయాలు తెలుసుకుంటాం. తిరిగి బస్తర్?లోని తమ గ్రామాలకు రావడానికి వారి ఇష్టాన్ని తెలుసుకుని బస్తర్? కలెక్టర్?కు పూర్తి నివేదిక ఇస్తాం.- కల్యాణ్?సింగ్, అసిస్టెంట్ కమిషనర్?.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ రెండవ విలన్ బి ఆర్ ఎస్...

- బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్రం పదేళ్లలో పది లక్షల కోట్లు ఇచ్చింది.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...



ధర్మపురి ప్రతినిధి :- ఏప్రిల్ 28 (తొలి అడుగు) పెగడపల్లి: 2001లో ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారాన్ని పంచుకొని తెలంగాణ ప్రాంత ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు మొదటి విలన్ అయితే టిఆర్ఎస్ పార్టీ రెండవ విలన్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట నెహ్రూ తెలంగాణాను బలవంతంగా ఆంధ్రలో కలిపారని ఆ తర్వాత తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి 1969వ సంవత్సరంలో తెలంగాణా తొలి దశ ఉద్యమం ప్రారంభమైందని ఆ ఉద్యమంలో 400 మంది తెలంగాణ వాదులను బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అలాంటి మోసపూరిత కాంగ్రెస్ పార్టీతో 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆరెస్ పార్టీ పొత్తు పెట్టుకుని కేంద్రంలో రాష్ట్రంలో అధికారాన్ని పంచుకొని తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు. 2009 డిసెంబర్ 9 నాడు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించిన తర్వాత ఆంధ్ర పెత్తందార్ల ఒత్తిడికి తలొగ్గి డిసెంబర్ 23 2009 నాడు తెలంగాణ ప్రకటనను వాపస్ తీసుకుంటే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని అన్నారు. ఆతర్వాత కేసీఆర్ మహాకూటమి పేరుతో తెలంగాణ వ్యతిరేక పార్టీ అయినా కాంగ్రెస్,టిడిపి, కమ్యూనిస్టులతో ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మరింత ఆలస్యం అయిందని దానికి ప్రతిఫలంగా 1200 మంది విద్యార్థులు నిరుద్యోగులను బలి తీసుకున్న పార్టీలు కాంగ్రెస్,టిఆర్ఎస్ అని అన్నారు. 2014 కంటే ముందు పార్లమెంటులో బిజెపి ప్రతిపక్ష నేత స్వర్గీయ సుష్మా స్వరాజ్ గారు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తెలంగాణ ఏర్పాటులో పెద్దన్న పాత్ర పోషించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని పరస్పర విమర్శలు చేసుకుంటున్నా కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలను అయోమయంలో పడేస్తున్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగిన వారే కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రులుగా కొనసాగుతూ గత ప్రభుత్వ వైఫల్యం వల్లే అప్పుల పాలు అయిందని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని తొమ్మిదిన్నరేళ్లలో కేంద్రం నుండి 10లక్షల కోట్ల నిధులు ఇచ్చామని వీటికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మూడు గంటల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు కెసిఆర్ ఎందుకు స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్, బిఆరెస్ రెండు ఒక్కటేనని మొన్న జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రుజువయిందని ఎద్దేవాచేశారు.

# భారీగా తగ్గిన బంగారం ధరలు...

తొలి అడుగు అక్షయ తృతీయకు ముందు బంగారం ధరల్లో డౌన్ ట్రెండ్ కొనసాగుతోంది.. గత నెల రోజులుగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న బంగారం ధరలు కాస్త ఊరటను ఇచ్చాయి. లక్షను టచ్ చేసి దాటిపోయిన బంగారం ధర గత రెండు రోజులుగా తగ్గుముఖం పడుతుంది. నేడు మరింతగా తగ్గి పసిడి ప్రియులకి భారీ ఊరట కలిగించింది. సోమవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి.. అక్షయ తృతీయకు ముందు బంగారం ధరల్లో డౌన్ ట్రెండ్ కొనసాగుతోంది.. గత నెల రోజులుగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న బంగారం ధరలు కాస్త ఊరటను ఇచ్చాయి. లక్షను టచ్ చేసి దాటిపోయిన బంగారం ధర గత రెండు రోజులుగా తగ్గుముఖం పడుతుంది. నేడు మరింతగా తగ్గి పసిడి ప్రియులకి భారీ ఊరట కలిగించింది. సోమవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి.. ఆల్‌టైమ్ హై లక్ష నుంచి నుంచి దాదాపు రూ.3,500 వరకు బంగారం ధర తగ్గింది. తాజాగా.. పది గ్రాముల బంగారంపై రూ.700 మేర ధర తగ్గింది. దేశియంగా 22 గ్రాముల బంగారం ధర రూ.89,400 లు ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.97530గా ఉంది. 22 క్యారెట్లపై రూ.620, 24 క్యారెట్లపై రూ.680 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.100 మేర తగ్గి రూ.1,01,800లుగా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.89,400 లుగా ఉంది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.97వేల 530 రూపాయిలుగా ఉంది.మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.లక్షా 11 వేల 800 రూపాయిలుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.89,400 లుగా, 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.97వేల 530 రూపాయిలుగా ఉంది. కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.లక్షా 11 వేల 800 రూపాయిలుగా ఉంది.ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,550, 24 క్యారెట్ల ధర రూ.97680 లుగా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89400, 24 క్యారెట్ల ధర రూ.97530. చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89400, 24 క్యారెట్ల ధర రూ.97530 లుగా ఉంది. ఢిల్లీలో సిల్వర్ కేజీ ధర రూ.101,800 లు ఉండగా.. ముంబైలో రూ.101,800, చెన్నైలో రూ.1,11,800లుగా ఉంది.

# నిన్నటి సభలో నీకు దుఃఖం ఎందుకు వస్తుంది కేసీఆర్




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 28 :-నిన్నటి సభలో నీకు దుఃఖం ఎందుకు వస్తుంది కేసీఆర్, భూ భారతి చట్టాన్ని అమలు చేసినందుక, ప్రజలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నందుకా, మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పిస్తున్నందుకా కేసీఆర్ అని, సభలో భూ భారతి చట్టాన్ని గూర్చి సభలో చర్చిస్తే నీకు చెప్పుల దండలు తప్పేవి కావు అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం శాకారంలో భూ భారతి (%వా= ూజు% 2025) అవగాహన సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ధరణిని బంగాళా ఖాతంలో కలుపుతామని చెప్పాం, భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం అని చెప్పారు. అదేవిధంగా ధరణి ముసుగులో బిఆరెస్ నాయకులు సొంతం చేసుకున్నారన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధరణి మహా ప్రసాదం అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. నిన్నటి సభలో భూ భారతి గూర్చి చర్చిస్తే చెప్పుల దండలు తప్పేవి కావని ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాల కోసమే భూ భారతి చట్టాన్ని మేధావులు,అణువజ్ఞులైన రైతులతో చర్చించి భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు.ఈ చట్టాన్ని తెచ్చాం కానీ అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రెవెన్యూ అధికారులు తప్పు చేస్తే ఆర్డీవోకు, ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టరు కు, కలెక్టర్ తప్పు చేస్తే సీసీఎల్ఏ కు పిర్యాదు చేయవచ్చునని ప్రజలకు సూచించారు. గత ప్రభుత్వంలో బిఆరెస్ నాయకులు వారి అవసరాలు తీర్చలేదని వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారని, త్వరలో వీఆర్వో వ్యవస్థను ఉనరుద్దరిస్తామని మంత్రి చెప్పారు. అదేవిధంగా అధికారులు రైతులు కార్యాలయాల చుట్టు తిప్పకుండా వారి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. రెండు మూడు రోజుల్లోగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని పొంగులేటి తెలిపారు.

# 99 పైసలకే ఉర్సా కంపెనీకి వైజాగ్ భూములు కట్టపెట్టిన చంద్రబాబు మానసిక స్థితి ఏంటి అని వాసంసెట్టి సుభాష్ చెప్పాలి

- 50 సంవత్సరాలు నిండిన బీసీ సోదరులకు ఇస్తామన్న పెన్షన్ ఎప్పుడు ఇస్తారు అని క్యాబినెట్లో ఆయన పక్కన కూర్చునే మీరే చెప్పాలి
- చెల్లికి మళ్ళీ మళ్ళీ పెళ్లి అన్న విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టులె మళ్ళీ మళ్ళీ చంద్రబాబు నాయుడు మొదలు పెడుతున్నారు
- దా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. రావులపాలెం. రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి నిన్న గోపాలపురం విచ్చేసి జగన్మోహన్ రెడ్డి గారి పైన విమర్శ చేసిన కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మానసిక పరిస్థితి బాలేదని ఆయన ప్రతిపక్షం కోసం పోకిరి సినిమాలో అలీ గారు మాదిరిగా భిక్షాటన చేస్తున్నారని రాజకీయ విమర్శ చేస్తే ఆయన తట్టుకోలేరని అన్నారు. ఈ విషయం సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ మతిస్థిమితం లేనిది జగన్మోహన్ రెడ్డి గారికి కాదు మీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు. మతిస్థిమితం లేదు కాబట్టే 99 పైసలకే వైజాగ్ లోని భూములని ఉర్సా అనే కంపెనీకి ప్రజల సొమ్మును ధారదత్తం చేశారు. అలాగే ఇది ప్రతి విమర్శ అనుకుని గత సంవత్సరం ఎన్నికలలో హామీ కింద 50 సంవత్సరాలు నిండిన బీసీ సోదరులందరికీ పెన్షన్ ఇస్తామన్న మీ నాయకుడు క్యాబినెట్లో ఉండి మీరు కూడా ఆయన్ని అడిగి పెన్షన్ ఎప్పుడు ఇస్తారో తెలపాల్సిందిగా డిమాండ్ చేస్తూ అనంతరం పైన ఉన్న ఏమి తెలపలేక పోతే మీ ప్రభుత్వ నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని విశాఖపట్నం పిచ్ ఆసుపత్రిలో జాయిన్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విమానయానం ప్రియం..!

# అంతర్జాతీయ రూట్లలో 12 శాతం ఛార్జిల పెంపు

తొలి అడుగు అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారిపై మరింత భారం పెరగనుంది. పహెల్గాం ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్ ఆ దేశ గగనతలాన్ని మూసివేసింది. దీంతో భారత్‌లో రిజిస్టర్ అయిన అన్ని విమానాలతోపాటు ఇక్కడి యాజమాన్యంలో ఉన్న విమానాలు పాక్ గగనతలం గుండా ప్రయాణించేందుకు అనుమతి లేదు. యూరప్, అమెరికా, మిడిల్‌ఈస్ట్ తదితర దేశాలకు పాక్ గగనతలంపై నుంచి భారత విమాన సర్వీసులు వెళ్లే అవకాశాలు లేకపోవడంతో చుట్టూ తిరిగి ప్రయాణించడంతో వ్యయాలు పెరిగాయి. ఆయా భారాన్ని ప్రయాణికులపై మోపాలని విమాన సంస్థలు నిర్ణయించాయి. దాదాపు 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచనున్నట్లు తెలుస్తోంది. భారత్ నుంచి ఉత్తర అమెరికా, బ్రిటన్, యూరప్ తదితర దేశాలకు వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికుల సమయం మరింత పెరిగిందని ఇప్పటికే ఎయిర్ ఇండియా, ఇండిగో లాంటి సంస్థలు తమ ప్రయాణికులకు సమాచారం ఇస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాలకు వెళ్లే విమాన ప్రయాణ సమయం 2 గంటల నుంచి 2.5 గంటల వరకు పెరిగిందని ఓ పైలట్ తెలిపారు. దీంతో చమురు, నిర్వహణ వ్యయం పెరగడంతో విమాన ఛార్జీలను పెంచాలని ఆయా సంస్థలు భావిస్తున్నాయన్నారు. ఢిల్లీ, అమృత్‌సర్, జైపూర్, లక్నో, వారణాసి తదితర నగరాల నుంచి ప్రయాణించేవారు అదనపు సమయం వెచ్చించడంతో పాటు అదనపు వ్యయం భరించాల్సి వస్తోందని విమానయాన సంస్థల వర్గాలు పేర్కొన్నాయి. ప్రయాణానికి అదనపు సమయం పట్టడం వల్ల ఇతర దేశాల్లో కనెక్టింగ్ విమానాలు అందుకోవడం కష్టం కావొచ్చు. ఇది కూడా ప్రయాణీలపై భారం పెంచనుంది. కాగా.. భారత విమానాలకు తమ గగనతలాన్ని పాక్ మూసివేయడం ఇదే మొదటిసారి కాదు. బాలాకోట్ వైమానిక దాడుల నేపథ్యంలో 2019 ఫిబ్రవరిలోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తింది

## ఎన్నో బాయ్ ఫ్రెండ్ అంటారు

తొలిఅడుగు : లెజెండరీ నటుడు కమల్ హాసన్ కూతురు అనే గుర్తింపుతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పటికీ.. కొన్నేళ్లకే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించింది శృతి హాసన్. కెరీర్ ఆరంభంలో ఒడుదొడుకులు ఎదుర్కొన్న ఆమె.. ఆ తర్వాత బాగానే నిలదొక్కుకుంది. సౌత్ ఇండియన్ టాప్ హీరోయిన్లలో ఒకరిగా ఎదిగింది. శృతి సినిమాల పరంగానే కాక వ్యక్తిగత విషయాలతోనూ తరచుగా వార్తల్లో నిలుస్తుంటుంది. ఆమె జీవితంలో ఇప్పటికే రెండు విఫల ప్రేమగాథలున్నాయి. గతంలో మైకేల్ కోర్సాలే అనే యూకే నటుడు, మ్యుజీషియన్‌తో ఆమె కొన్నేళ్లు రిలేషన్‌షిప్‌లో ఉంది.తర్వాత అతడి నుంచి విడిపోయి కొన్నేళ్లు సింగిల్‌గా ఉన్న శృతి.. తర్వాత శాంతను అనే విజువల్ ఆర్టిస్ట్‌తో కొంతకాలం ప్రేమలో ఉంది. ప్రస్తుతం అతడి నుంచి కూడా విడిపోయి సింగిల్ స్టేటస్‌లోకి వచ్చేసింది. ఐతే తన లవ్ లైఫ్ గురించి జనాలు మాట్లాడుకునే తీరు, అడిగే విధానం తననెంతో బాధిస్తుందని శ్రుతి హాసన్ తెలిపింది. "ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఫెయిల్యూర్ లవ్ స్టోరీలు ఉంటాయి. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు నేర్చుకుంటాం. నాక్కూడా బ్రేకప్ స్టోరీలు ఉన్నాయి. బ్రేకప్ అయ్యాక దాని గురించి నేను ఎక్కువ ఆలోచించను. ఐతే నా లవ్ స్టోరీలను ఉద్దేశించి జనం మాట్లాడే తీరు చిత్రంగా ఉంటుంది. 'ఇతను ఎన్నో బాయ్ ఫ్రెండ్' అని అడుగుతుంటారు. వాళ్లకు అర్థం కాని విషయం ఏంటంటే.. వాళ్లకు అది ఒక నంబర్ మాత్రమే. కానీ నా సంగతి వేరు. నేను కోరుకున్న ప్రేమను పొందడంలో నేను అన్నిసార్లు ఫెయిలయ్యానని అర్థం. అది నన్ను బాధ పెడుతుంది. నేనూ మనిషినే కదా. ఇది ఎందుకు అర్థం చేసుకోరు.



## మరోసారి చిరుకు జోడీగా నయనతార..!

తొలిఅడుగు మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు.





## రాజమౌళి రాజముద్ర ఎప్పుడు పడుతుంది



తొలిఅడుగు : ఎస్-ఎస్ఎంబి 29 షూటింగ్ మొదలై నెలలు గడిచి రెండు షెడ్యూల్స్ అయిపోయినా ఇప్పటిదాకా ఒక్క అప్డేట్ లేకపోవడం మహేష్ అభిమానులను డిస్టబ్ చేస్తోంది. కనీసం పూజా కార్యక్రమాల వీడియో అయినా రిలీజ్ చేయాల్సిందని ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. జక్కన్న ఎంత జాగ్రత్తగా ఉన్నాడంటే కనీసం సెల్ ఫోన్లలో తీసిన ఫోటో సైతం బయటికి రాలేదు. ఆ రోజు పూజకు హాజరైన వాళ్లకు తప్ప బయట ప్రపంచానికి ఆ తతంగం ఎలా జరిగిందో ఎవరికీ తెలియదు. ఈ నేపథ్యంలో హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రాజమౌళి మహేష్ మూవీ గురించి ఏమైనా మాట్లాడతాడానే ఆశలు ఫాన్స్ లో ఉన్నాయి.అయితే ఒక్కటి స్పష్టంగా గుర్తు పెట్టుకోవాలి. రాజమౌళి వస్తోంది నాని ఈవెంట్ కి. ఎట్టి పరిస్థితుల్లో వేరే టాపిక్ మీదకు డైవర్ట్ అవ్వడానికి ససేమిరా ఒప్పుకోరు. యాంకర్ ఒత్తిడి చేసినా, ఫ్యాన్స్ గోల చేసినా ఎలాంటి రియాక్షన్ ఉండదు. ఒక నవ్వు నవ్వేసి టైం వచ్చినప్పుడు చెబుతానని తప్పించుకుంటారు తప్పించి ఎలాంటి అప్డేట్ ఇవ్వరు. సో హిట్ 3 వేడుకను ఆ కోణంలో చూడకుండా నాని వైపు నుంచి మాత్రం ఎంజాయ్ చేయాలి. త్వరలో ఆఫ్రికా వెళ్ళబోతున్న ఎస్ఎస్ఎంబి 29 టీమ్ ప్రస్తుతం వీసా ఫార్మాలిటీస్ పూర్తి చేసుకునే పనిలో ఉంది. అక్కడో నెల నుంచి రెండు నెలల మధ్య చిత్రీకరణ ఉంటుందని యూనిట్ టాక్. మే 31 కృష్ణగారి పుట్టినరోజు రాబోతున్న సందర్భంగా ఆ రోజు ఏమైనా అనౌన్స్ మెంట్ వచ్చే అవకాశం లేకపోలేదు. చిన్న టీజర్ సిద్ధమవుతోందని అంటున్నారు కానీ రాజమౌళి రాజముద్ర పడితే తప్ప అది బయటికి రాదు. లేదంటే ఏదైనా పోస్టర్ తో సర్దుకోవాల్సి రావొచ్చు.

## రెండేళ్ల గ్యాప్.. సమంత 'శుభం' కార్డు

తొలిఅడుగు : రెండేళ్లుగా సిల్వర్ స్క్రీన్ కు దూరమైపోయిన సమంతా ఎట్టకేలకు వెండితెర మీద కనిపించబోతోంది. అది కూడా డ్యూయల్ రోల్ లో. అంటే నటిగా కాదు లెండి. నిర్మాతగా ప్లస్ క్యామియో చేసిన యాక్టర్ గా. ఆమె ప్రొడక్షన్ లో నిర్మాణమైన మొదటి సినిమా శుభం మే 9 విడుదల కానుంది. హరిహర వీరమల్లు తప్పుకోవడంతో ఆ స్లాట్ పట్టేసిన సామ్ తన అభిరుచిని కంటెంట్ లోనూ చూపిస్తోంది. ఇవాళ ట్రైలర్ లాంఛ్ చేశారు. నోటెడ్ క్యాస్టింగ్ లేకుండా దాదాపు అందరూ కొత్తగా వాళ్ళతో తెరకెక్కిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ లో వెరైటీ పాయింట్ తీసుకున్నారు. ప్రవీణ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం కథేంటో చెప్పేశారు. ముగ్గురు కుర్రాళ్లు కొత్తగా పెళ్లి చేసుకుంటారు. ఆ భార్యలకేమో టీవీ సీరియళ్ళు అంటే మహా పిచ్చి. రాత్రి తొమ్మిది కావడం ఆలస్యం పిడుగులు పడుతున్నా సరే చూడటం మిస్ చేసుకోరు. ఆఖరికి శోభనం రోజు కూడా. అయితే ఇది కేవలం అక్కడితో ఆగిపోదు. ఆ సీరియల్ మహత్యమో ఇంకేదైనా బ్రహ్మ రహస్యమో ఏమో కానీ ఈ ఆడాళ్ళకు దెయ్యం పూనుతుంది. మొగుళ్లను కొట్టడం మొదలెడతారు. ఇది తమ సమస్య అనుకుంటే ఊళ్ళో చాలా మందికి ఉందని తెలుస్తుంది. అప్పుడు ఎంట్రీ ఇస్తుంది ఒక లేడీ బాబా (సమంత). ఇంతకీ ఈ భూతాల గోలేంటి, ఆ సీరియల్ చూడటం వల్ల వాళ్లు ఎందుకిలా అయ్యారనేది తెరమీద చూడాలి. చూస్తుంటే సమంతది ప్రాధాన్యం కలిగిన గెస్టు రోల్ గా కనిపిస్తోంది. సస్పెన్స్ లో పెట్టకుండా ఆమె క్యారెక్టర్ ని రివీల్ చేయడం ద్వారా ఫ్యాన్స్ కు ముందే హింట్ ఇచ్చారు. షోర్ పోలీస్ సంగీతం సమకూరుస్తున్న శుభంకు మొత్తం యూత్ టాలెంట్ పని చేశారు. నటీనటులు, టెక్నీషియన్లు అంతా వాళ్లే. హిట్ 3 విడుదల కాగానే దీనికి సంబంధించిన ప్రమోషన్లు స్పీడప్ చేసేందుకు సమంత పక్కా ప్లానింగ్ తో ఉందట. అదే రోజు శ్రీవిష్ణు సింగల్ తో పాటు జగదేకవీరుడు అతిలోకసుందరి 3డి రీ రిలీజ్ ఉన్నాయి. టైటిల్ దగ్గరి నుంచి కాన్సెప్ట్ దాకా విభిన్నంగా అనిపిస్తున్న శుభం ఆడియన్స్ ని మెప్పిస్తే ప్రొడ్యూసర్ గా సామ్ కి హిట్టు పడ్డట్టే.

